తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
పేజీలు : 06
మంగళవారం
06 జనవరి 2026



# గోల్డ్ దొంగలు దొరికారు

### నగల దుకాణం దోపిడీ కేసును చేదించిన పోలీసులు

**ఐదుగురు నిందితుల అరెస్టు.. నిందితుల్లో అంతర్రాష్ట్ర నేరస్థుడు, రౌడీషీటర్**

**కారు, బైకు, డమ్మీ పిస్టల్ స్వాధీనం**

**మల్కాజిగిరి జనవరి 5 (జనంసాక్షి) :** కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం ప్రాంతంలోని బాలాజీ జ్యువెలరీ దుకాణంలో పట్టపగలే జరిగిన దోపిడీ కేసును కీసర పోలీసులు ఛేదించారు. ఈ నేరానికి పాల్పడిన ఐదుగురు సభ్యుల ముఠాను సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.నేరేడ్‌మెట్‌లోని డిసిపి కార్యాలయంలో మల్కాజిగిరి డీసీపీ శ్రీధర్, ఎస్వోటీ డీసీపీ రమణారెడ్డితో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ముంబైకి చెందిన నజీమ్ అజీజ్ కోటాడియా(39) ప్రధాన నిందితుడు. ఇతనిపై గతంలో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పీడీ యాక్ట్ నమోదై ఉంది.ఇతను బిషూ కర్మ ఏకేందర్ సింగ్ (24) రాజేందర్ సింగ్ (19) రతన్ సింగ్ బహదూర్ (23) తో కలిసి ఒక ముఠాగా ఏర్పడి నగర శివార్లలోని నగల దుకాణాలను లక్ష్యంగా చేసుకున్నాడు. ఈ నెల 2న నాగారంలోని బాలాజీ జువెలర్స్ లో ఇద్దరు వ్యక్తులు కస్టమర్లుగా దుకాణంలోకి వెళ్లి పరిస్థితిని గమనించారు. అంతా అనుకూలంగా ఉందని సంకేతం ఇవ్వగానే బయట ఉన్న నిందితులు గొడ్డలి, డమ్మీ పిస్టల్‌తో లోపలికి ప్రవేశించారు. దుకాణంలోకి ప్రవేశించిన నిందితులు యజమాని సందీప్ గెహ్లాట్‌పై గొడ్డలితో దాడి చేసి గాయపరిచిన అనంతరం నగలతో పారిపోయేందుకు ప్రయత్నించగా, షాపు యజమాని సందీప్ గాయపడినప్పటికీ ధైర్యంగా వారిని అడ్డుకున్నారు. నిందితుల చేతిలోని నగల బ్యాగును వెనక్కి లాక్కోవడంతో, వారు కేవలం కొన్ని బంగారు మాటీలతో పల్సర్ బైక్‌పై పరారయ్యారు. దుకాణం యజమాని



ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేసుకుని సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకొని విచారించగా,రతన్ సింగ్ గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్. మిగిలిన నిందితులపై సదాశివపేట, షాద్ నగర్, అదిబట్ల, సంగారెడ్డి పోలీసు స్టేషన్లలో పలు దోపిడీ కేసులు ఉన్నాయి. నిందితుల నుంచి దోపిడీకి వాడిన మారుతీ బాలెనో కారు, పల్సర్ బైకు, డమ్మీ పిస్టల్, గొడ్డలిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సాంకేతిక ఆధారాలతో నిందితులను పట్టుకున్న కీసర ఇన్ స్పెక్టర్ అంజనేయులు, ఎస్వోటీ బృందాలను డీసీపీ అభినందించారు.

## జీహెచ్ఎంసీ కమిషనర్‌ను కలిసిన డిప్యూటీ మేయర్



**ఉప్పల్, జనవరి 6 (జనంసాక్షి) :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్‌లో కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ని మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నగర అభివృద్ధి, ప్రజాసౌకర్యాల మెరుగుదల, పారిశుద్ధ్య నిర్వహణ, రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ పటిష్ఠత వంటి అంశాలపై ఇరువురు సానుకూలంగా చర్చించారు. నగరాన్ని మరింత శుభ్రంగా, సురక్షితంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు జీహెచ్ఎంసీ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని డిప్యూటీ మేయర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కమిషనర్ ఆర్.వి. కర్ణన్ నూతన సంవత్సరంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా జీహెచ్ఎంసీ ముందుకు సాగుతుందని తెలిపారు.

## నా ఓటమికి చౌదరిగూడ బిజెపి నాయకులే కారణం

**మనస్థాపానికి గురైన చౌదరిగూడ బీజేపీ నాయకుడు నల్ల ప్రభు**



**జిల్లెడ్ చౌదరిగూడ (జనంసాక్షి) :** గుర్తు కేటాయింపు జరిగిన నాటి నుండే నాకు వ్యతిరేకంగా నడిచారు. ఎన్నో ఆశలతో చౌదరిగూడ 10వ వార్డు సభ్యునిగా ఎన్నికల బరిలో నిలిచాను. కచ్చితంగా బోడంపాటి శ్వేత చంద్రబాబు గౌడ్ బలపరిచిన అభ్యర్థిగా గెలుపొందుతానని గట్టిగా విశ్వసించాను కానీ, నమ్ముకున్నవారే నా కొంప ముంచారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు చౌదరిగూడ 10 వ వార్డు అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన నల్ల ప్రభు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వయంగా చౌదరిగూడ బిజెపి పార్టీ నాయకులే నా ఓటమికి కారకులయ్యారని మండిపడ్డారు. తన ఓటమికి ఇతరులు కారణం కాదని, అలా తాను భావించడం లేదని తన గెలుపు కోసం సొంత పార్టీ నాయకులు ఎవరు పనిచేయలేదని అన్నారు. తనకు గుర్తు కేటాయించిన నాటి నుండి నాపైన బిజెపి నాయకులు కుట్ర చేశారే తప్ప తనకు అండగా నిలబడలేదని నల్ల ప్రభు పేర్కొన్నారు. మొదటి నుండి చౌదరిగూడ గ్రామంలో పనిచేసేవాడి వెంట ఉండరని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఎవరైతే బాగా పనిచేస్తారో వాళ్లకు కాళ్లలో కట్టెలు పెట్టడం తప్ప మరో పని చేయరని అన్నారు. తనవైపు నిలబడకుండా అవతలి పార్టీ బలపరిచిన అభ్యర్థిని నమ్మారని ఇది బాధాకరమని నల్ల ప్రభు వాపోయారు.

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

**శ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి 10 లక్షల విరాళం ప్రకటన**

**మొదటి విడతగా5,లక్షలు విరాళం అందించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



**తలకొండపల్లి జనవరి 05(జనంసాక్షి) :** ప్రస్తుతం పోటీ ప్రపంచంలో ఆధ్యాత్మికతతోనే మానవులకు మానసిక ప్రశాంతత అందుతుందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,టాన్స్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం అబశ్రీ–శ్రీతలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మ నరసింహస్వామి దేవాలయాన్ని ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా లక్ష్మనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి పాల్గొని,స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ..స్వామి వారి ఆలయ అభివృద్ధికి ప్రకటించిన రూ.10 లక్షలలో భాగంగా,మొదటి విడతగా రూ.5 లక్షల చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందించినట్లు తెలిపారు.మిగతా 5 లక్షల రూపాయలను బ్రహ్మోత్సవాల సందర్భంగా విరాళంగా అందిస్తామని చెప్పారు.ఆలయాల అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని,ఆలయాల అభివృద్ధి చేయడం మన అందరి బాధ్యత అని అన్నారు.ఆలయాల అభివృద్ధి ద్వారా ఆధ్యాత్మిక పెరిగి ప్రజల్లో భక్తి భావం పెరిగి,శాంతి సమతుల్యత వెల్లువిరుస్తాయని పేర్కొన్నారు.ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఇంత పెద్ద మొత్తంలో ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.కి శ్రీ వేదాద్రి లక్ష్మనరసింహస్వామి దివ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని,భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గూడ శ్రీనివాస మూర్తి,మాజీ ఎంపీటీసీ అంబాజీ,మాజీ ఉప సర్పంచులు అజీజ్,నరసింహ్మ,స్థానిక నాయకులు వెంకట్ రెడ్డి,అంజయ్య గౌడ్,మల్లేష్, రాజు,రవి లతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నరేందర్ గౌడ్,శివ గౌడ్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

## కొత్తపేట గ్రామ సర్పంచ్ పట్లూరి హైమావతి జగదీశ్వర్



**కేశంపేట, జనవరి 5 (జనంసాక్షి) :** కొత్తపేట గ్రామంలో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ పట్లూరి హైమావతి జగదీశ్వర్ అన్నారు. గ్రామంలోని ఐదవ వార్డులో కరెంటు పోల్స్ లేక కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. విషయాన్ని వార్డు సభ్యురాలు పుట్నాల అనూష రాజు సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన సర్పంచ్ విద్యుత్ పోల్స్ ను వేయించారు. పనులను కాంగ్రెస్ నాయకులు పట్లూరి మహేశ్వర్, రంగు శంకర్, పుట్నాల రాజు పర్యవేక్షించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత



**కేశంపేట, జనవరి 5 (జనంసాక్షి) :** మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన లబ్ధిదారులకు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ పట్లూరి జగదీశ్వర్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. గ్రామానికి చెందిన యామ గురు చరణం కు 48 వేల, మ్యాదరి మణెమ్మకు 12 వేల, తాళ్ల పరుషవేదికి 29 వేల 5 వందల, తట్టేపల్లి వెంకటయ్యకు 60 వేల, మ్యాదరి సాయికుమార్ కు 24 వేల 5 వందల, కమ్మరి బ్రహ్మాచారికి 86 వేల రూపాయల విలువ గల సీఎంఆర్ ఎఫ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ.. అనారోగ్యం పాలై ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని అన్నారు. అనంతరం లబ్దిదారులు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, సర్పంచ్ హైమావతి జగదీశ్వర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగు శంకర్, మామిడి అంజయ్య గౌడ్, గడ్డమీది ఆంజనేయులు, పుట్నాల రాజు, నేదునూరు శ్రీను , అన్నం గారి బాలరాజ్, పుట్నాల కృష్ణయ్య, శేఖర్ రెడ్డి, మల్లయ్య, మహేష్, సురేష్ పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమమే ధ్యేయం

## మాజీ ఎంపీపీ చంద్ర శేఖర్ యాదవ్

**శామీర్ పేట్, జనవరి 5(జనంసాక్షి):** తుంకుంటలో సోమవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు, ప్రత్యేక తరగతుల సందర్భంగా, షామీర్ పేట మండల పరిషత్ మాజీ అధ్యక్షులు బొల్లేబోయిన చంద్రశేఖర్ యాదవ్ విద్యార్థులకు స్నాక్స్ అందించ డానికి ముందుకు వచ్చారు.ఈ సందర్భంగా వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. దాదాపుగా రెండు నెలల వరకు వారు ప్రతి రోజు సాయంత్రం 10వ తరగతి విద్యార్థులకు స్నాక్స్ అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రెడ్డి, ఉపాధ్యాయులు తిరుమలేష్, అన్నపూర్ణ ,నాగ శారద, శ్రీనివాస్ రెడ్డి ,వనజ, రజిని మంజుల, పద్మ, వరలక్ష్మి భాగ్యరేఖ ,శ్రీదేవి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# నిజాంపేట్ డంపింగ్ యార్డ్‌ను మరో మరోచోటికి తరలించాలి



**నిజాంపేట్ డిసెంబర్ 5 (జనంసాక్షి) :** నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ వద్ద గల డంపింగ్ యార్డ్ ను మరోచోటికి తరలించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిజాంపేట్ సర్కిల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ సభ్యుడు రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్స్ వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ తరలించి స్థానికుల ఆరోగ్యా లను కాపాడాలని సిపిఎం పార్టీ గా కోరుతున్నా కోరుచున్నామని తెలిపారు. ఈ డంపింగ్ యార్డ్ కారణంగా డబుల్ బెడ్ రూమ్స్ వద్ద ఈగలు, దోమలు, వీధి కుక్కలు, పందికొక్కులు, ఎలుకలు విపరీతంగా పెరిగి స్థానికు లను అనారోగ్యానికి గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విపరీతమైన దుర్గందంతో డబుల్ బెడ్ రూమ్స్ వాసులు అక్కడ నివసించలేని పరిస్థితి నెలకొందన్నారు. దోమలతో డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాల బారిన పడుతున్నారని తెలిపారు. డంపింగ్ యార్డ్ ను ఆనుకొని మహిళా డిగ్రీ కళాశాల నిర్మాణం పూర్తి అయినా ఈ డంపింగ్ యార్డ్ కారణంగానే మహిళా కళాశాల ఏర్పాట్లు జాప్యం అవుతుందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. స్థానికంగా బాచుపల్లి, నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్స్, తెలుగు యూనివర్సిటీ, మహిళా డిగ్రీ కళాశాల, సాయి నగర్, రాజీవ్ గృహకల్ప పరిసర కాలనీల ప్రజలు డంపింగ్ యార్డ్ తో చాలా ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. నిజాంపేట్ సర్కిల్ కమిషనర్ , రెవెన్యూ అధికారులు కల్పించుకొని డబుల్ బెడ్ రూమ్స్ వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ ను వెంటనే తరలించాలని డిమాండ్ చేశారు. నిజాంపేట్ డంపింగ్ యార్డ్ లో ఎక్కడెక్కడో చెత్త అంతా అక్కడికి తెచ్చి దుర్వాసనతో ప్రజల ప్రాణాలకు గండంగా మారుతున్న పట్టించుకోని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, డంపింగ్ యార్డ్ తో ఇబ్బంది పడుతున్న చర్యలు చేపట్టకపోవడం సరికాదన్నారు, కుత్బుల్లాపూర్ నియోజవర్గం స్థానిక ఎమ్మెల్యే నిజాంపేట్ సర్కిల్ డంపింగ్ యార్డ్ తో ప్రజల అనారోగ్యాలు. వారు పడే అనేక ఇబ్బందుల పట్ల ఇప్పటివరకు స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు, గతంలోనే అధికారుల దృష్టికి డంపింగ్ యార్డ్ విషయంలో మాట్లాడిన త్వరలో ఇక్కడ్నుంచి డంపింగ్ యార్డ్ తరలిస్తామన్నట్టు మాట్లాడి ఇప్పటివరకు డంపింగ్ యార్డ్ గాని తరలించకపోవడం సిగ్గుచేటు అన్నారు, ప్రజలకు సమస్యగా మారిన డంపింగ్ యార్డ్ ను అక్కడి నుంచి తరలించాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్న లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాజీవ్ గృహకల్ప శాఖ కార్యదర్శి . ఎన్ బాలపీర్, సిపిఎం పార్టీ రాజీవ్ గృహకల్ప నాయకులు పి. స్వామి పాల్గొన్నారు.

# వెనిజులాపై అమెరికా దురాక్రమణను ఆపండి

## సీఐటీయు వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్



**వికారాబాద్ జిల్లా బ్యూరో జనవరి 5 (జనంసాక్షి):** వెనిజులాలోని వివిధ ప్రదేశాలపై అమెరికా బాంబు దాడి చేయడం ద్వారా చేపట్టిన దురాక్రమణ చర్యను సీఐటీయూ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మైపాల్ రామకృష్ణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. సిఐటియు వికారాబాద్ జిల్లా కార్యాలయం వికారాబాద్ మండలంలోని సిద్ధు లూర్ గ్రామంలో నిరసన తెలియజేస్తూ వేర్వేరు ప్రకటనలో భారతీవ్రంగా ఖండించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ వెనేజులా అధికార మార్పు తీసుకురావటా నికి, మధురో ప్రభుత్వాన్ని అస్థిరపరచటానికి గత కొన్ని వారాలుగా అమెరికా వెనిజులా చుట్టూ తన సైనిక మరియు నావికా దళాలను సమీకరించింది. డిసెంబర్ 2025 మొదటి వారంలో ప్రకటించిన అమెరికా జాతీయ భద్రతా వ్యూహం 2025 యొక్క నిజస్వరూపం ఇప్పుడు బయట పడిందని అన్నారు. పశ్చిమార్ధగోళంలో అమెరికా దళాల కేంద్రీకరణ మరియు మొత్తం ప్రాంతాన్ని తన నియంత్రణలోకి తీసుకురావాలనే ఉద్దేశ్యాన్ని ట్రంప్ ప్రకటించడం పొరుగుదేశాల అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకోవటమే. 2017, 2018 లో కూడా ఇదే తరహాలో వ్యాఖ్యలు చేయటం మనం చూసాము. ముఖ్యంగా వెనెజులా, నికరాగువ, క్యూబాలకు వ్యతిరేకంగా ఈ రకంగా దాడులకు ప్రయత్నిస్తుందన్నారు.. అమెరికా దురాక్రమణను వెంటనే ముగిం చాలని, కరేబియన్ సముద్రం నుండి తన దళాలన్నింటినీ ఉపసంహరించుకోవాలని సీఐటీయూ డిమాండ్ చేస్తోంది. లాటిన్ అమెరికాను శాంతి ప్రాంతం గా ప్రకటించాలి. సార్వభౌమ దేశాల అంతర్గత వ్యవహారాల్లో అమెరికా జోక్యం చేసుకోవడానికి అనుమతించ కూడదని వ్యాఖ్యానించారు. అమెరికా దురాక్రమణను ఖండిస్తూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఒక తీర్మానాన్ని ఆమోదించాలి. వెనిజులాపై తన దురాక్రమణను వెంటనే ఆపడానికి అమెరికాపై అంతర్జాతీయ ఒత్తిడి పెంచాలని సీఐటీయూ డిమాండ్ చేస్తోం ది. భారత ప్రభుత్వం ఈ దాడులను ఖండినీచాలి అని అన్నారు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నర్సమ్మ కోశాధికారి చంద్రయ్య డి? ఐ టి యు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుదర్శన్ చందు కవిత అనురాధ నిర్మల లక్ష్మీబాయి రవిశంకర్ రాజు రాములు పాల్గొన్నారు.

# జాతీయ పౌరసరఫరాల దుకాణం ప్రారంభించిన కొలన్ హనుమంత రెడ్డి



**నిజాంపేట్ డిసెంబర్ 5(జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 294 డివిజన్ బహదురుపల్లి పరిధిలోని పోచంపల్లి డబుల్ రూమ్ ప్రాంతంలో శ్రీహరి ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర జాతీయ పౌర సరఫరాల పథకం దుకాణాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సోమవారం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి అర్హ కుటుంబానికి ఆహార భద్రత కార్డు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్ పి వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాము గౌడ్, మైసిగారి శ్రీనివాస్ , కావలి గణేష్, యువజన సీనియర్ నాయకులు బొంగునూరి కిశోర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి, అకుల ప్రేమ్ కుమార్, సదానందం మరియు డబల్ బెడ్ రూమ్ వాసులు పాల్గొన్నారు.

# మొయినాబాద్ మున్సిపాలిటీపై బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తాం

పట్లోళ్ల కార్తీక్ రెడ్డి



**మొయినాబాద్, జనవరి 05, (జనంసాక్షి):** మున్సిపాలిటీపై బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని అంజనాదేవి గార్డెన్లో బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గంలో బీఆర్ఎ స్ బలంగా ఉందని.. అందులో మొయినాబాద్లో మరింత బలంగా ఉందన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులే అత్యధికంగా గెలవడం అందుకు నిదర్శనమ న్నారు. బీఆర్ఎస్ అధికారం కోల్పోయాక పార్టీ గుర్తులపై జరుగుతున్న మొదటి ఎన్నికలు ఇవేనని.. కాంగ్రెస్ పార్టీపై ఉన్న వ్యతిరేకతను ఓట్లుగా మార్చుకోవడానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డులకు కమిటీలు వేయాలని.. మున్సిపల్ స్థాయిలో స్టీరింగ్ కమిటీ వేసి సమన్వయం చేసుకోవాలని చెప్పారు. పార్టీకోసం పనిచేసే కార్యకర్తలే అభ్యర్థులను ఎంపిక చేయాలని సూచించారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేసి అత్యధిక సీట్లు గెలిచి మున్సిపల్ చైర్మన్ పదవిని దక్కించుకోవాల న్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ప్రజల్లోకి వెళ్లాలన్నారు. సమావేశంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అంతరెడ్డి, కొత్త నర్సింహ్మారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్రెడ్డి, ఉపాధ్యక్షుడు జయవంత్, మాజీ సర్పంచ్లు శ్రీహరియాదవ్, నరోత్తంరెడ్డి, మాజీ ఎంపీటీసీలు మాణిక్ రెడ్డి, శ్రీనివాస్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ జగన్మోహన్రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్లు డప్పు రాజు, రవుఫ్, నాయకులు నర్సింహ్మాగౌడ్, రవియాదవ్, సురేందర్ గౌడ్, అంజిరెడ్డి, వీరయ్య, వెంకటేష్, పరమేష్, రాము, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నార్సింగిలో గుర్తు తెలియని మహిళ మృతి దర్యాప్తు ప్రారంభం



**రాజేంద్రనగర్,జనవరి5(జనంసాక్షి):** నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని పుప్పాల గూడ గ్రామం, ఎల్ఐసి కాలనీ పార్క్ సమీపంలో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైం దని ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి తెలిపారు.ఆయన ప్రకారం డయల్ 100 కాల్ సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకు ని పరిశీలించారు. మృతురాలి వయస్సు సుమా రు 30-40 సంవత్సరాలు కాగా, నీలం రంగు స్వెటర్ ధరించి ఉంది. స్థానికుల సమాచా రం ప్రకారం ఆమె భిక్షాటన జీవితం గడిపే మహిళగా తెలుస్తోంది. ఈ ఘట నపై నార్సింగి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్ట్ మా ర్టం నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్ మార్చురీకి తరలించారు. మృతురాలి గుర్తింపు మరణ కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది. ఎవరైనా సమాచారం తెలిసిన వారు నార్సింగి పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఇన్స్పెక్టర్ కోరారు.

## మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డిపై అసమ్మతి రాగం అంటూ చేసిన ప్రచారం అవాస్తవం బీఆర్ఎస్ నాయకులు



**బొంరాస్ పేట,దుద్యాల జనవరి 5 (జనంసాక్షి):** కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పై అదే పార్టీకి చెందిన కొందరు నాయకులు అసమతి రాగం అంటూ జరిగిన ప్రచారం అవాస్తవమని సోమవారం దుద్యాల మండలం గౌరారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు చాంద్ పాషా, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని పార్టీ నాయకులు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాడని ఆయన వ్యక్తిత్వము ఎలాంటిది అనేది కొడంగల్ ప్రజలకు తెలుసునని,అసత్య ప్రచారాలను మానుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 7 నుండి 10 వరకు మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం

### డీఈఈ శశాంక్ మిశ్రా,ఏఈ హర్షిత్ రెడ్డి



**బొంరాస్ పేట, జనవరి 5 (జనంసాక్షి):** మిషన్ భగీరథ ఎల్లూరు పంపు హౌస్ నుండి గౌరీదేవిపల్లి పంప్ హౌస్ కు వచ్చే ఎమ్మెస్ పైప్ లైన్,వాల్స్ నిర్వహణ పనుల కారణంగా ఈనెల 7 నుండి 10 వరకు నాలుగు రోజుల పాటు కొడంగల్ పంప్ హౌస్ నుండి నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని డీఈఈ శశాంక్ మిశ్రా,ఏఈ హర్షిత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దౌల్తాబాద్, దుద్యాల,కొడంగల్, బొంరాస్ పేట మండలాల ప్రజలు నాలుగు రోజులపాటు అంతరాయం కలిగే నీటి సరఫరాకు సహకరించాలని కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**తలకొండపల్లి జనవరి 05(జనంసాక్షి):** తలకొండపల్లి మండల కేంద్రంలో గత మూడు రోజుల క్రితం వంకరముని కృష్ణయ్య ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై మరణించారు.సోమవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్వారా విషయాన్ని తెలుసుకున్న ఏఎంసి డైరెక్టర్ మిట్టపల్లి అంజయ్య గుప్తా-సునంద,లు అందించిన సహకారంతో రూ,3 వేలు ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..బాధిత కుటుంబానికి పార్టీ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్,డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ,టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్, జూలపల్లి శ్రీనివాస్, సురేష్, కుమార్, శేఖర్, పాల్గొన్నారు.

## దేవాదాయ భూములను ఫ్యూచర్ సిటీలోకి తీసుకోవద్దు

### నజ్దిక్ సింగారం ఉపసర్పంచ్ వన్నవాడ రవీందర్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, జనవరి 5(జనంసాక్షి) :** యాచారం మండలంలోని నందివనపర్తి ఓంకా రేశ్వర స్వామి ఆలయానికి చెందిన సుమారు 1400 ఎకరాల భూమిని ఫ్యూచర్ సిటీలో డెవలప్మెంట్ భాగంగా ప్రభుత్వం తీసుకోవాలనే ఆలోచనను వెనక్కి తీసుకొని దేవాదాయ శాఖ భూములు పూర్వం నుంచి సాగు చేస్తున్నరైతులకు సాగు చేసుకునే విధంగా అవకాశం ఇవ్వాలని నజ్దిక్ సింగారం ఉపసర్పంచ్ వన్నవాడ రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాచారం మండలంలోని నందివనపర్తి, కుర్మిద్ద, సింగారం, నానక్ నగర్ నాలుగు గ్రామాల ప్రజలు ఓంకా రేశ్వర భూములు సాగుచేసుకొని జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ భూములు భారత్ ఫ్యూచర్ సిటీలో డవలప్మెంట్‌లో భాగంగా ప్రభుత్వం దేవాదాయ భూములు తీసుకోవాలని చూస్తుందని దీనివల్ల ప్రభుత్వం రైతుల పొట్టకొట్టొద్దని అన్నారు. ప్రభుత్వం దీనిపై మరొక్కసారి పునరోచన చేసి రైతులు సాగుచేసుకునే భూమిని రైతులు సాగుచేసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అత్తాపూర్‌లో బాండ్ ఓవర్ ఉల్లంఘన రౌడీ షీటర్ రిమాండ్



**రాజేంద్రనగర్,జనవరి5(జనంసాక్షి):** అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిఖ్ చావనీకి చెందిన రౌడీ షీటర్ సర్దార్ రవీందర్ సింగ్ (43) బాండ్ ఓవర్ నిబంధనలను ఉల్లంఘించిన కేసులో రిమాండ్‌కు తరలించారు. ఈ వ్యక్తిని గత సంవత్సరం మార్చి 21న ఒక సంవత్సరం సత్ప్రవర్తన బాండ్ ఓవర్‌కు గురిచేశారు. అయితే, ఆ ఉత్తర్వులను అతిక్రమిస్తూ గత సంవత్సరం ఏప్రిల్ 13న అత్తాపూర్ పీఎస్‌లో నమోదైన మరో నేరంలో పాల్గొన్నాడు. దీంతో అప్పటి అత్తాపూర్ పోలీస్ ఇన్స్పెక్టర్ కె. నాగేశ్వరరావు అతనిని రాజేంద్రనగర్ జోన్ డీసీపీ ఎదుట హాజరు పరచగా, బాండ్ ఓవర్ ఉల్లంఘన నిర్ధారణ కావడంతో సోమవారం బిఎన్ఎ స్ఎస్ సెక్షన్ 141(1)(ఎ) ప్రకారం రిమాండ్‌కు పంపించారు. బాండ్ ఓవర్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చట్టపరమై న చర్యలు తీసుకుంటామని రాజేంద్రనగర్ జోన్ ఏసిపి హెచ్చరించారు.

## అంతర్జాతీయ చట్టాలను గౌరవించని అమెరికా

### సిపిఐ నేత హరిసింగ్ నాయక్ ఆరోపణ



**అబ్దుల్లాపూర్ మెట్టు, జనవరి 5(జనంసాక్షి):** అమెరికా అంతర్జాతీయ చట్టాల ను, ప్రజాస్వామ్య సూత్రాలను లెక్కచేయకుండా వ్యవహరిస్తోందని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అబ్దుల్లాపూర్ మెట్టు మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్ తీవ్రంగా విమర్శించారు.శనివారం ఆయన మాట్లాడుతూ, ప్రపంచం మొత్తం తమ ఆధిపత్యంలో ఉండాలనే అహంకార ధోరణితో అమెరికా అనేక దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుం టోందని ఆరోపించారు. ఇంగ్లాండ్ వలస పాలన నుంచి స్వాతంత్ర్యం పొందిన అమెరికా, ఆ చరిత్రను మర్చిపోయి స్వాతంత్ర్య దేశాలపై దాడులు చేస్తోందని విమర్శించారు.వెనిజువేలా దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోపై అమెరికా చర్యలు ప్రజాస్వామ్య విరుద్ధమని హరిసింగ్ నాయక్ ఆరోపించారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా అనే కారణాన్ని చూపుతూ వెనిజువేలా వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ఏ దేశ సార్వభౌమత్వాన్ని గౌరవించకుండా ఇలాంటి చర్యలకు పాల్పడటం ప్రమాదకర పరిణామాలకు దారితీస్తుందని అన్నారు.ప్రపంచ శాంతిని కాపాడాల్సిన బాధ్యత ఉన్న అమెరికా, అదే సమయంలో ఇతర దేశాలపై దౌర్జన్య చర్యలకు పాల్పడటం విచారకరమని పేర్కొన్నారు. ఇలాంటి అప్రజాస్వామిక చర్యలను ప్రపంచ దేశాలు ఖండిం చాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ అంశంపై ఐక్యరాజ్య సమితి తక్షణమే జోక్యం చేసుకొని వెనిజువేలా దేశంలో శాంతి నెలకొనేలా చర్యలు తీసుకోవా లని, అలాగే అమెరికా దౌర్జన్య ధోరణిపై స్పష్టమైన వైఖరి తీసుకోవాలని హరిసింగ్ నాయక్ డిమాండ్ చేశారు.

## 5 వార్డులో నూతన నల్ల కలెక్షన్



**మర్పల్లి జనవరి 5 (జనంసాక్షి):** రానున్నది ఎండాకాలం అని మర్పల్లి గ్రామంలో ఏ కాలనీలో కూడా నీటి ఎద్దడితో ఇబ్బంది కాకుండా ఉండేం దుకు అవసరమైన చోట నూతన నల్ల కనెక్షన్ ఇవ్వాలని గ్రామ సర్పంచ్ రామేశ్వర్ ఆదేశాల మేరకు సోమవారం 5 వార్డులో నూతన నల్ల కలెక్షన్ ఇచ్చామని గ్రామ ఉప సర్పంచ్ కొప్పుల ప్రభు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ మ్యాన్ క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో బీఆర్ఎస్వి విద్యార్థుల చేరికలు



**రాజేంద్రనగర్,జనవరి 5 (జనంసాక్షి):** బీఆర్ఎస్వి విద్యార్థి సంఘం నుంచి 15 మంది యువకులు డింపు శామ్యూల్ అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ చేరికలు పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగాని రవికుమార్ ఆధ్వర్యంలో, బీఆర్ఎస్ అధ్యక్షులు నాగరాజు సమక్షంలో దత్తు, సంజయ్, అన్వేష్, శ్రీకాంత్, రంజిత్, పండు, నాని తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాగరాజు వారికి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి సంఘాల సమస్యలపై తక్షణమే స్పందిస్తామని, విద్యార్థి సంఘాలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి మహేష్ పాల్గొన్నారు. దత్తు, సంజయ్, శ్రీకాంత్, రంజిత్, పండు, నాని బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## శ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహా స్వామి బ్రహ్మోత్సవాలకు భారీ విరాళం

### అన్న ప్రసాద వితరణకు రూ,3 లక్షలు విరాళం అందించిన బారాస యువ నాయకులు వానరాసి వెంకటేష్



**తలకొండపల్లి జనవరి05(జనంసాక్షి):** శ్రీశ్రీశ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని వచ్చే భక్తులకు అన్న ప్రసాద వితరణకు తనవంతు సహకారం అందించాలనే భక్తితో సోమవారం వెల్జాల్ గ్రామానికి చెందిన బారాస యువ నాయకులు వానరాసి వెంకటేష్,వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం అనువంశిక ఆలయ ప్రధాన ధర్మకర్తలు గూడ శ్రీనివాసమూర్తి,కి రూ,3 లక్షల చెక్కును విరాళంగా అందించారు. ఈ సంద ర్భంగా వానరాసి వెంకటేష్,కుటుంబ సభ్యులను వేదాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఎల్లప్పుడూ దీవించునని ఆలయ ధర్మకర్త గూడ శ్రీనివాసమూర్తి దీవించారు.

## పద్మారం శివారులో నెలకొల్పుతున్న క్రషర్ మిషన్ అడ్డుకొని తీరుతాం

### సర్పంచ్ మోనాచారి



**జిల్లేడ్ చౌదరిగూడ (జనంసాక్షి):** ప్రభుత్వ భూములను అధికారులు కాపాడా లి ప్రైవేటు వ్యక్తులకు భూములు కట్ట పెట్టి ఏదేచ్చగా వ్యాపారాలు చేసుకోమని చెప్పడం ఎంతవరకు సమంజసం. ఈ మిషనరీ వలన వందల ఎకరాల భూములు పాడవుతున్నాయి భూమిలో పరస్కుపోయిన రాయిని వెలికితీయడం కోసము ఇక్కడ ఏర్పాటు చేయడం మంచి పద్ధతి కాదు 20 30 ఫీట్ల లోతుకు మిషనరీల ద్వారా రాయిని తీసి అమ్ముకొని వ్యాపారాలు చేస్తామంటే ఊరుకునేది లేదు క్రషర్ మిషన్ ఇక్కడ ఏర్పడితే రైతులు రాబోయే తరాల్లో నీటి వసతి లేక ఇబ్బంది పాలవుతారు పూర్తిగా భూగర్భ జలాలు అడుగం టుకపోయి మూగజీవులకు నీళ్లు దొరకని పరిస్థితి ఎదురవుతుంది దయచేసి ఇక్కడి నుంచి క్రషర్ మిషన్ తొలగించాలని సర్పంచ్ పేర్కొంటున్నారు. ఉమ్మడి మండలంలో తుంపల్లి శివారులోనెలకొల్పిన నెలకొల్పిన క్రషర్ మిషన్ బాగోతం చూస్తూనే ఉన్నాం దాదాపుగా 80,90, మీటర్ల లోతుకు మిషనరీ లను రాయి వెలికి తీసి కంకర, డస్ట్ రూపంలో వ్యాపారం జరుగుతుంది. అక్కడ నీటి వసతి లేక, పేల్చిన శబ్దాలకు మూగజీవాలు ఎంత ఇబ్బంది ఎదుర్కొంటున్నాయో చూస్తే అర్థమవుతుంది. ఇలాంటి కంపెనీల వల్ల భారీ శబ్దాలతో ప్రజలకు హాని కలిగిస్తాయని పేర్కొన్నారు.

# ఘనంగా పిఆర్‌టియుటిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**శంకర్ పల్లి, జనవరి 05 (జనంసాక్షి):** శంకర్పల్లి మండలశాఖ 2026 కాలమానిని ఆవిష్కరించిన రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి,స్థానిక ఎమ్మార్వో సురేందర్, మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్. శంకర్పల్లి మండల శాఖ 2026 క్యాలెండర్ను సోమవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం యందు ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ... ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధించి త్వరలో డిప్యూటీ డిఇ వో వరకు ప్రమోషన్లు ఇప్పించే బాధ్యత పిఆర్టియు సంఘాన్నిదని త్వరలో పెండింగ్ బిల్స్ ఇప్పిచ్చే విధంగా , మంచి పిఆర్‌సిని కూడా సాధిం చే విధంగా పిఆర్‌టియు సంఘం ప్రయత్నిస్తుందని ప్రభుత్వ ఉద్యోగులకు పూర్తిస్థాయిలో పనిచేసే హెల్త్ కార్డ్స్ సాధిస్తామని టెట్ ఎగ్జామ్ పైన కూడా 2009 కన్నా ముందు నియామకం కబడ్డ ఉపాధ్యాయులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని టెట్ అర్హత నుండి మినహాయింపు ఇప్పించే బాధ్యత పిఆర్‌టియు సంఘాన్నిదని తెలిపారు. అదేవిధంగా మోడల్ స్కూల్ కేజీబీవీ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల సమస్యలను కూడా త్వరలో సాధిస్తామని తెలిపారు. ఈ



కార్యక్రమంలో పిఆర్‌టియుటిఎస్ శంకర్పల్లి మండల అధ్యక్షులు బి మాణిక్యం, ప్రధాన కార్యదర్శి కే.బాలరాజ్ అధ్యక్షులు సి రాములు,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాములు, సంజీవరావు, మహమ్మద్ పాషా,రమ అదేవిధంగా జిల్లా కార్యవర్గ సభ్యులు రవికాంత్ రెడ్డి,శ్రీరాములు సిపిస్ సంఘం జిల్లా అధ్యక్షులు తాహెర్ ఆలీ, మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్కేపల్లి గ్రామ శివారులో ప్రభుత్వ భూమిని 14 ఎకరాల భూమిని

## ఆక్రమణ చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోండి

### భారతీయ జనతా పార్టీ డిమాండ్

**మోమిన్ పేట జనవరి 5 (జనంసాక్షి) :** మోమిన్ పేట మండల కేంద్రంలో గల ఎన్కేపల్లి గ్రామంలో గల గ్రామ శివారులో సర్వేనెంబర్ 42 లో గల 14 ఎకరాలు భూమిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తిపై కెరియర్ తీసుకోవాలని మోమిన్ పేట మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఆశీ రెడ్డి గ్రామ సర్పంచ్ మెగావత్ మహిపాల్ వార్డు సభ్యులు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు మండల తహసిల్దార్ కు ఎంపీడీవో కు డిప్యూటీ కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ఆశి రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవుల పేరిట భూమిని ఆక్రమించి తన సొంత లాభం కోసం ఆక్రమించుకున్న గుట్ట మీద రాములు పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవులను ముస్లింలను ప్రోత్సహిస్తున్నందున వారు రెచ్చిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు మండలంలో ప్రభుత్వ భూములను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం అధికారులపై ఉందని లేనిపక్షంలో తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన తాసిల్దార్ డిప్యూటీ కలెక్టర్ ఎంపీడీవోలకు ఇచ్చిన ఫిర్యాదు



లో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకుడు రంగనాథ్ బిజెపి మండల మాజీ అధ్యక్షుడు పటేల్ చంద్రశేఖర్ రంగనాథ్ శ్రీకాంత్ రెడ్డి విశ్వ హిందూ పరిషత్ బజరంగ్దళ్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## 26వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తా

- ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి.. ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కారం
- ఫోన్ చేయండి ....సమస్యలు పరిష్కరించ బడతాయి
- 26వ వార్డు బిఆర్ఎస్ పార్టీ యువనేత రజక నర్సింలు

**తాండూరు జనవరి 5(జనంసాక్షి):** పట్టణంలోని 26వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని బీఆర్ఎస్ పార్టీ 26వ వార్డు యువనేత రజక నర్సింలు పేర్కొన్నారు. సోమవారం తాండూర్ పట్టణం మున్సిపల్ పరిధిలోని 26 వార్డులో గత కొన్ని రోజులుగా చెత్తాచెదారంతో పేరుకుపోయిన ముళ్ళకంచెలను జెసిబి సహాయంతో తొలగించారు అదేవిధంగా వార్డులో ప్రజల కోరిక మేరకు మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా 26వ వార్డు బిఆర్ఎస్ పార్టీ యువనేత రజక నర్సింలు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. వార్డులో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి ఫోన్ ద్వారా తెలిపితే వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు. వార్డు ప్రజలతో మమేకమై సమస్యలను అడిగిన వెంటనే పరిష్కరిస్తున్నారు. 26వ వార్డు ప్రజల మద్దతు ఆదరాభిమానాలు తనకు నిండుగా ఉన్నాయని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధిస్తానని వెల్లడించారు.



## మణికొండ - నెక్నాంపూర్ సమస్యలపై డిసీకి వినతి



**రాజేంద్రనగర్, జనవరి 5 (జనంసాక్షి):** నూతనంగా బాధ్యతలు చేపట్టిన జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి ని మణికొండ బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, మణికొండ నెక్నాంపూర్ డివిజన్లలో పరిష్కారం కాని పలు సమస్యలను లిఖితపూర్వకంగా అందజేశారు. ట్రాఫిక్ సమస్యల నివారణకు ఎలక్ట్రికల్ పోల్స్ మార్పు, ఆక్రమణల తొలగింపు, పుప్పాలగూడ స్మశాన వాటికకు రహదారి, అంబేద్కర్ భవనం పేరు నిర్ణయం, బుల్కాపూర్ నాలా పునర్నిర్మాణం, దోమల నివారణ, వీధి శునకాలకు షెల్టర్ హోమ్స్ వంటి అంశాలను వారి దృష్టికి తీసుకువచ్చారు.సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని డిప్యూటీ కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ,గుట్ట మీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్, సంగం, రమేష్, శ్రీకాంత్, కిరణ్, షేక్ ఐరిష్, సుమనలిని,బిందు తదితరులు పాల్గొన్నారు.

## కళా నగర్‌లో స్వచ్ఛభారత్, పసుమాములలో అక్షరాస్యతపై సర్వే




**అబ్దుల్లాపూర్మేట్, జనవరి 5(జనంసాక్షి):** హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో పసుమాముల, కళా నగర్ ప్రాంతాల్లో కొనసాగుతున్న ప్రత్యేక శీతాకాల శిబిరాల్లో భాగంగా సోమవారం నాలుగో రోజు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిట్ 1 వాలంటీర్లు కళా నగర్‌లోని పట్టణ ప్రకృతి వనం పార్క్‌లో పెరిగిన కంప చెట్లు, చెత్తను తొలగించి పార్కు పరిసరాలను పరిశుభ్రం చేశారు. చిన్నపిల్లలు ఆడుకునేందుకు అనువుగా పార్కును శుభ్రపరచి స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి తమ వంతు సహకారం అందించారు. అదేవిధంగా యూనిట్ 2 వాలంటీర్లు పసుమాముల గ్రామంలో ఇంటింటికి వెళ్లి కుటుంబాల సామాజిక పరిస్థితులు, అక్షరాస్యత స్థితిగతులపై సర్వే నిర్వహించారు. ఈ క్రమంలో కొంతమంది వృద్ధులకు వారి పేర్లు రాయడం నేర్పించి అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. భోజన విరామం అనంతరం గ్రామ్య రిసోర్స్ సెంటర్ ఫర్ ఉమెన్, హైదరాబాద్ డైరెక్టర్ కె. సుమలత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్త్రీ?పురుషుల సమానత్వం, ఆడపిల్లలపై వివక్ష నిర్మూలన, పోక్సో చట్టం వంటి అంశాలపై విద్యార్థులు, గ్రామస్తులకు విశదంగా వివరించారు. ఈ కార్యక్రమాలలో స్థానిక కౌన్సిలర్లు రామలింగం, భవాని, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఇ. యాదగిరి రెడ్డి, డా. ఎస్. శారదా దేవితో పాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

## నేర్రవెల్లి గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం



**ఇబ్రహీంపట్నం,జనవరి 5 (జనంసాక్షి):** ఇబ్రహీంపట్నం మండలం నేర్రపల్లి గ్రామంలో ఎమ్మెల్యే మాల్ రెడ్డీ రంగారెడ్డి నిదులతో ఐదు లక్షల రూపాయల తో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ హేమలత, సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మాల్ రెడ్డీ రంగారెడ్డి సహకారం తో నేర్రపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామం గా తీర్చి దిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్ప సర్పంచ్,వేణు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోడ్డు యాదగిరి రెడ్డి ,దుబ్బాక లింగం, తాళ్లకృష్ణ , ఇంద్రమ్మ కమిటీ సభ్యులు నిమ్మల నాగరాజు, పచ్చల సైదులు, నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం, గుడ్డేటి అరుణ్, ,బద్దుల నరసింహ పాల్గొన్నారు..

## కనకమామిడి శ్రీ వెంకటేశ్వర ఆలయంలో చోరీ

**శ్రీదేవి, భూదేవి అమ్మవార్ల ఆభరణాల తోపాటు నగదు ఎత్తుకెళ్లిన గుర్తుతెలియని వ్యక్తులు**

**మొయినాబాద్, జనవరి05, (జనంసాక్షి):** శ్రీ వెంకటేశ్వర ఆలయంలో శ్రీదేవి, భూదేవి అమ్మవార్ల ఆభరణాల తోపాటు నగదును అపహరించిన ఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఫిర్యాదుదారుడు కనకమామిడి గ్రామానికి చెందిన కొండ లక్ష్మీకాంత్ రెడ్డి,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మొయినాబాద్ మండల పరిధిలోని కనకమామిడి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ఆదివారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఆలయంలోకి చొరబడి హుండీ పగలగొట్టి అందులో ఉన్న 1,15,000 వేల నగదు తోపాటు శ్రీదేవి అమ్మవారి బంగారు ఆభరణాల విలువ 3,75000 వేలు, భూదేవి అమ్మవారి బంగారు ఆభరణాల విలువ 2,10,000 వేల సుమారు మొత్తం 5,80,000 వేల విలువగల బంగారు ఆభరణాలతో పాటు నగదును గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారని తెలిపారు. ఫిర్యాదుదారుడు తెలిపిన వివరాల ప్రకారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి



**తాండూరు జనవరి 5(జనంసాక్షి):** మృతురాలి కుటుంబ సభ్యులకు బాలాజీ నర్సింగ్ అధినేత డాక్టర్ సంపత్ కుమార్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. సోమవారం నియోజకవర్గంలో ని బషీరాబాద్ మండలం క్యాద్గిరా గ్రామనికి చెందిన సిరేలి శాంతమ్మ అకాల మరణం చెందారు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు బాలాజీ నర్సింగ్ అధినేత డాక్టర్ సంపత్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వెంటనే స్పందించిన సంపత్ కుమార్ మృతురాలు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ అంత్యక్రియలలకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీవీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. నేటి సమాజంలో మానత దృక్పథంతో డాక్టర్ సం పత్ కుమార్ పెదప్రజలకు చేయుత నివ్వడం అబినందనియమన్నారు. డాక్టర్ సంపత్ కుమార్ లాంటి వ్యక్తు సమాజంలో నూటికి ఒక్కరే ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

### కరడుగట్టిన బైకు దొంగల ముఠా అరెస్ట్...

# 21 ద్విచక్ర వాహనాల స్వాధీనం

**చోరీ సొత్తు విలువ 80 లక్షలు... అధికారులకు మియాపూర్ ఏసిపి అభినందన**



**శేరిలింగంపల్లి, జనవరి 05 (జనంసాక్షి) :** రాత్రి వేళలలో ఇళ్ల ముందు పార్కింగ్ చేసిన ధ్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ఒక కరడు గట్టిన ముఠాను సోమవారం మియాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే ఈ వ్యవహారంలో మియాపూర్ ఏసిపి సిహెచ్ వై శ్రీనివాస్ విస్తూపోయే వివరాలను వెల్లడించడం విశేషం. జల్సాలకు అలవాటు పడిన ఇద్దరు వ్యక్తులు సులభంగా డబ్బు సంపాదించడానికి తప్పుడు మార్గంలో దొంగతనాన్ని ఎంచుకొని ఎల్లముందు పార్క్ చేసిన ద్విచక్ర వాహనాలను రాత్రి వేళలో దొంగిలించి వాటి నెంబర్ ప్లేట్లను మార్చి, ఇంజన్ నంబర్లను తొలగించి అమాయకులైన ఇతరులకు అమ్ముతూ వచ్చిన సొమ్ముతో జులాయిగా తిరుగుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం వీరి ప్రవృత్తి. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నారాయణపురం ప్రాంతానికి చెందిన నాలం దుర్గా శ్రీనివాస్, సాయికిరణ్(23), అదే ప్రాంతానికి చెందిన గొట్టపు లీలా సాయి 21, ఈస్ట్ గోదావరి జిల్లా జగ్గంపేటకు చెందిన పురం శెట్టి విజయసాయి ప్రసాద్ 25, దేవగుప్తం కాజీపేట ప్రాంతానికి చెందిన గడ్డం ప్రవీణ్ 25 స్నేహితులుగా ఉంటూ ద్విచక్ర వాహనాల మెకానికులుగా జీవనం కొనసాగిస్తున్నారు. సులభంగా డబ్బు సంపాదించాలన్న ఉద్దేశంతో ఇళ్ళ ముందు పార్కింగ్ చేసి ఉన్న లక్షల రూపాయలు విలువ చేసే పెద్ద పెద్ద ద్విచక్ర వాహనాలను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడిన ద్విచక్ర వాహనాలను వాటి చాసిస్ నంబర్లు, ఇంజన్ నంబర్లను తొలగించి వేరే నెంబర్లు ఏర్పాటు చేసి ఇతరులకు అమ్మడం, ఆ వాహనాల విడిభాగాలను తొలగించి ఇతరులకు అమ్మడం వీరికి అలవాటు. ప్రధానంగా సైబరాబాద్, సంగారెడ్డి పరిధిలో రాత్రి వేళల్లో ఇళ్ళ ముందు పార్కింగ్ చేసిన లక్షల విలువచేసే కెటిఎం హంక్, రాయల్ ఎంఫీల్డ్ వాహనాలను దొంగిలించేవారు. ఈ క్రమంలో కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ పరిధిలో 11, అమీనాపూర్ పరిధిలో 3, చందనగర్ లో 3, గచ్చిబౌలి 2, మియాపూర్ 1 ఆర్ సి పురం లో 1 కేసు వీరిపై నమోదయినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. నాలం దుర్గ శ్రీనివాస్ సాయి కిరణ్, రాజమండ్రి, అత్తాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో రెండు సార్లు అరెస్ట్ అయి జెలుకు వెళ్లిన చరిత్ర ఉందని, పురంశెట్టి విజయ్ శివ సాయి ప్రసాద్ ట్రాక్టర్ దొంగతనంలో ఆంధ్ర లోని అనకాపల్లి జిల్లా పోలీస్ స్టేషన్లో అరెస్టు అయినట్లు అధికారులు గుర్తించారు. కాగా వీరి మిత్రుడైన ప్రవీణ్ పరారీలో ఉన్నట్లు ఏసీపీ శ్రీనివాస్ తెలియ జేశారు. ఈ నేపథ్యంలో మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి సైబర్ వ్యాలీలో డిసెంబర్ 14 న ఓ ధ్విచక్ర వాహనము చోరీకి గురైనట్లు మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు అందడంతో కేసు దర్యాప్తును మొదలుపెట్టి సాంకేతిక పరిజ్ఞానం, కేసు పురోగతిలో ఒక్కో మెట్టు అధిరోహించి నిందితులు ఇద్దరిని అదుపులోకి తీసుకోవడం జరిగిం దని, వారి వద్ద నుండి ద్విచక్ర వాహనాలతో పాటు మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కేసు చేధనలో మియాపూర్ క్రైమ్ విభాగం హెడ్ కానిస్టేబుళ్లు ప్రేమ్ కుమార్, యాదయ్య, కానిస్టేబుళ్లు పూర్ణచందర్, చంద్రబోస్, మల్లికార్జున్, రుశేశ్వర్, కీర్తి కుమార్, చంద్రశేఖర్ ను మియాపూర్ ఏసిపి ప్రత్యేకంగా అభినందించారు.

## మున్సిపల్ ఎన్నికల బరిలో పోటీకి సిద్ధం

### స్థానిక ప్రజల సహకారంతో ముందుకు యువనాయకుడు ఎస్ గోపాల్



**తాండూరు జనవరి 5(జనంసాక్షి):** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తాండూరు మున్సిపల్ పరిధిలోని 6వ వార్డ్ కౌన్సిలర్ గా భరిలో ఉంటానని యువనా యకుడు ఎస్ గోపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా జర్నలిస్టుగా పనిచేస్తున్న తాను ప్రజాసేవ చేసేందుకు ముందుకు వస్తున్నానని,మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నాయకత్వంలో తనకు బిఅర్ఎస్ పార్టీ అవకాశం కలిపిస్తే ఇందిరానగర్ లోని 6వ వార్డ్ నెంబర్ వార్డు నుండి పోటీలో ఉంటానని చెప్పారు. ప్రజాసేవలో నిరంతరం ఉండడంతోనే తనకు ప్రజల సహకారం కూడా ఉందని తెలిపారు.

## రాజీవ్ ఇందిరమ్మ కాలనీలో బోగస్ ఓట్లను తోలగించాలి

### మున్సిపల్ అధికారులకు వినతి

### రాజీవ్ ఇందిరమ్మ కాలనీ వాసులు



**తాండూరు జనవరి 5(జనంసాక్షి):** మున్సిపల్ పరిధిలోని రాజీవ్ ఇందిరమ్మ కాలనీలో బోగస్ ఓట్లను తోలగించాలని కాలనీ వాసులు కోరారు. సోమవారం మున్సిపాల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కౌంటర్లో కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ మున్సిపల్ పరిదిలోని 8వ వార్డ్ ను రెండు వార్డులుగా 1) రాజీవ్ వార్డ్ గా 2) ఇందిరమ్మ వార్డుగా ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా బోగస్, చనిపోయిన ఇతర వార్డుల, గ్రామాల ఓట్లను తొలగించాలన్నారు. సోమవారం మున్సిపాల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్లో ఫిర్యాదు చేశారు. తాండూర్ లోనే అత్యధికంగా ఈ వార్డులో 3249 ఓట్లు ఉన్నాయని గత ఎన్నికల్లో 2400 ఓట్లు మాత్రమే ఉన్నాయని ప్రస్తుతం 900 వందలకు పైగా బోగస్ ఓట్లు నమోదు అయ్యాయని తెలిపారు. వెంటనే భోగస్ ఓట్లను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిల్ వెంకన్న గౌడ్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లాని, వాజిడ్ నాజర్ ,మొయిజ్ ,క్కురెషి బాబా సాహెబ్ యూసుఫ్ రాజు గౌడ్ అమీనా బేగం పాల్గొన్నారు.

### నూతన సర్పంచులుప్రభుత్వ సంక్షేమ ఫలాలను అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా చూడాలి

### ఎంపీడీవో,సృజనసాహిత్య

**మోమిన్ పేట.జనవరి5(జనంసాక్షి):** మోమిన్ పేట మండలం లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా చూడాల్సిన బాధ్యత సర్పంచ్ పైన ఉందని ఎంపిడిఓ సృజన సాహిత్య అన్నారు. సోమవారం మండల కేంద్రం లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు , పంచాయతీ కార్యదర్శుల తో పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులకుసన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఖర్చుల వివరాలను ఈనెల 25 తేదీలోపు కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు విద్యావంతులు యువకులు అత్యధికంగా ఉన్నారని, కోల్కొందసర్పంచ్ విద్యావంతురాలు, కరణం కీర్తి రామకృష్ణ తెలంగాణసర్పంచుల సంఘం రాష్ట్ర మహిళా కార్యదర్శిగా ఎన్నికైనందుకు ఎంపీడీవోఅభినందించారు. ప్రభుత్వం ద్వారా వచ్చే పనులను సరైన సమయంలో పూర్తి చేయించాలని. సర్పంచులను ఆదేశించారు. అలాగే చీమల్ దారి ఆదర్శ గ్రామాన్ని అధిగమించి తమ తమ ఆదర్శ గ్రామాలుగా తీర్చి దిద్దుకోవాలని ఎంపీడీవో సర్పంచులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సదానందం, ట్రైనీ కలెక్టర్ పూజ, తాసిల్దార్ రవీందర్, వివిధ శాఖల అధికారులు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపసర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

